# తీగనాగయ్య ఉయ్యాలలో

తీగెవచ్చి మా వెలుగున వాలె

తీగనాగయ్య ఉయ్యాలలో

తీగె మీద కూచున్నదెవరో కానీ

తీగనాగయ్య ఉయ్యాలలో

తీగెమీద కూచున్నది కృష్ణమూర్తికాని

తీగనాగయ్య ఉయ్యాలలో

కృష్ణమూర్తి ముందరి కెవర్ని తెత్తం

తీగనాగయ్య ఉయ్యాలలో

గజ్జెల మువ్వల శ్రీలక్ష్మిని తెత్తం

తీగనాగయ్య ఉయ్యాలలో

కాటుక కళ్ళ పాపణ్ణి తెత్తాం

తీగనాగయ్య ఉయ్యాలలో

పాపణి ముందరికెవర్ని తెత్తం

తీగనాగయ్య ఉయ్యాలలో

గిరగిర తిరిగేటి గిలకను తెత్తం

తీగనాగయ్య ఉయ్యాలలో